బడి ఈడు పిల్లలందరికీ మెరుగైన విద్య : ఎంఈఓ

విశాలాంధ్ర-కవిటి : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, బడి ఈడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా సర్కారు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయం మజ్జి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కుసుంపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో బడిబాట కార్యక్రమం పై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ సామూహిక అక్షరాభ్యాసం, బాలికా విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ చదువుకు దూరమైన పిల్లలను పాఠాశాలలకు తీసుకురావటమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, త్రిలోచన్ బిసాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలపై రెవెన్యూ అధికారుల దాడులు

పట్టుబడిన రెండు జెసిబిలు... ఆరు ట్రాక్టర్లు

విశాలాంధ్ర-మందస : మందస గ్రామ పంచాయతీ గోపాల సాగర్ సమీపాన జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు తరలింపుపై అందిన సమాచారం మేరకు మందస రెవెన్యూ అధికారుల బృందం మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గోపాల సాగర్ సమీపాన జెసిబితో మట్టిని తవ్వి, సమీప రియల్ ఎస్టేట్ కు మట్టి తరలింపు జరుగుతుందన్న సమాచారం మేరకు మందస తహశీల్దార్ తిరుమల బాబు, డిటి కృష్ణమూర్తి, ఆర్ ఐ చిన్నారావు మరియు రెవెన్యూ,పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపుకు పాల్పడుతున్న రెండు జెసిబి లు, ఆరు ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నారు. వీటిని పోలీస్ స్టేషన్ కు తరలించి, రికార్డులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తిరుమల బాబు తెలిపారు.

రైల్వే బ్రిడ్జి పనులు త్వరగా చేపట్టాలి

ఎంపీ రామ్మోహన్ నాయుడుకు టిడిపి నాయకులు విన్నపం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని జాడుపూడి (ఆర్ఎస్) రైల్వే బ్రిడ్జి పనులు త్వరితగతిన చేపట్టాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కేంద్ర క్యాబినెట్ మినిస్టర్ రామ్మోహన్ నాయుడుకు విన్నవించారు. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ మినిస్టర్ రామ్మోహన్‌నాయుడుకు మండలంలోని బెలగాం పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు సంతోష్ పట్నాయక్, భీమా రౌలో,రంగ రౌలో,మనిచంద్రప్రకాష్ తోపాటు పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందజేసి సాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా బెలగాం పంచాయతీ పరిధిలో గల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును కోరారు.

కూటమి ప్రభుత్వంలో మాలలకి న్యాయం చేయాలి

రాజ్యాధికారంలో మాలలకి తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలి
- డిమాండ్ చేసిన దళిత సంఘాల జెఏసి నేతలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాలలకి రాజ్యాధికారంలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని దళిత సంఘాల జెఎసి నేతలు డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన మాలలకి మంత్రి వర్గంలో స్థానాలను పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఉపముఖ్యమంత్రి పదవిని మాలలకి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నామినేటెడ్ పదవులలో మాలలకి తగిన వాటా కల్పించాలని కోరారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్ జీఓ హోంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత సంఘాల జెఎసి నేతలు డా.కంత వేణు, తైక్వాండో శ్రీనులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన కులగణనలో అన్ని సామాజిక వర్గాల కంటే మాలల జనాభానే అత్యధికమని తేలిందన్నారు. రాష్ట్రంలో 59 ఉపకులాల ఎస్.సి జనాభా 18.8 కాగా అందులో మాలలు సుమారు 12 శాతంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరే ఇతర సామాజిక వర్గాల జనాభా మాలల జనాభా అంతలేదన్నారు. మాలల జనాభా కంటే తక్కువ జనాభా ఉన్న కాపు, యాదవ, ఖమ్మ, రెడ్డి తదితర సామాజిక వర్గాలకి ఇచ్చిన ప్రాధాన్యత మాలలకి ఇవ్వకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటుందని ఎన్నికల ముందు స్పష్టంగా చెప్పినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యధిక జనాభా కలిగినటువంటి మాలలకి తగిన ప్రాధాన్యతను కల్పించకపోవడం ద్వారా అన్యాయం చేసిందన్నారు. మంత్రి వర్గంలో జనాభా ప్రాతిపదికన పదవులు కేటాయించకపోవడం వల్ల మాలలకి నష్టం జరిగిందన్నారు. అత్యధిక జనాభా కలిగిన మాలలకి మంత్రివర్గంలో సంఖ్యను పెంచాలని,ఉపముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టి సామాజిక న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరును తిరిగి పెట్టడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేశారు. అదే స్ఫూర్తితో అంబేద్కర్ జీవిత చరిత్రను ,రాజ్యాంగంలోని సారాంశాలను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కోరారు. గత ప్రభుత్వం దళిత సంక్షేమ పథకాలు నిలుపుదల చేయడం వల్ల అర్హులైన దళితులకి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే దళితులు గత ప్రభుత్వానికి సార్వత్రిక ఎన్నికలలో గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. ఈ మీడియా సమావేశంలో దళిత జెఎసి నేతలు యజ్జల గురుమూర్తి ,పురుషోత్తం రాంబాబు, రమణ, నేతల అప్పారావు, అరుబారిక రాజు, పట్నాన మహేష్ ,పెయ్యల చంటి, పంకు మురళీ తదితరులు పాల్గొన్నారు.

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-పొందూరు : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పొందూరు మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. లైదాం ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బలివాడ వెంకటేశ్వర్లును డిటిఎఫ్ పొందూరు మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారని ఎన్నికల నిర్వాహకులుగా వ్యవహరించిన హరిప్రసన్న తెలిపారు. ఉపాధ్యక్షులుగా చౌదరి వేణుగోపాల్, తమ్మినైన విభీషణరావు, మండల ప్రధాన కార్యదర్శిగా గురుగుబెల్లి భాస్కరరావు, కార్యదర్శులుగా తమ్మినైన మురళీమోహన్ రావు, గండెం రామారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గురుగుబెల్లి గోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సమావేశంలో 117 జీవోను తక్షణమే రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ప్రకటించాలని, అమ్మకు వందనం పథకం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే అందివ్వాలని తదితర తీర్మానాలు చేశారు.

గత ఐదేళ్లలో సిసి రోడ్డుకు కూడా ప్రాధాన్యత లేదు

చేసింది తక్కువ చెప్పింది ఎక్కువ
- ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి : గత ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో సీసీ రోడ్డు కూడా ప్రాధాన్యత లేదని, పనులు చేపట్టింది తక్కువ ఆర్భాటం ఎక్కువ చేసి పరిపాలన సాగించారని ఎమ్మెల్యే అశోక్ అధికారుల ముందు అసహనం వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం ఎమ్మెల్యే అశోక్ క్యాంపు కార్యాలయం రామయ్య పుట్టుగలో నాలుగ మండలాల పంచాయితీ రాజ్ ఏఈఈ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నాలుగేళ్ల లో చేపట్టిన పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,వెల్ నెస్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీలు, బిఎంసియు నిధులు మళ్లింపు తదితర అంశాలపై చర్చించారు. నాలుగు మండలాల్లో 86 సచివాలయాలకు గాను 41,86 రైతు భరోసా కేంద్రాలకిగాను 36,68 వెల్నెస్ సెంటర్లకి గాను 17, 56 బి ఎం సి యుకి 3 పూర్తి చేశారని, డిజిటల్ లైబ్రరీలు ఒక్కటి కూడా ఏర్పాటు చేయలేదని ఎమ్మెల్యే అశోక్ మండిపడ్డారు. పూర్తిస్థాయిలో నిధులు మళ్లించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని అన్నారు. పనులు లేని దగ్గర మాత్రమే సీసీ రోడ్లకు అవకాశం కల్పించినట్లు సమీక్ష సమావేశంలో తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట మండలాల పంచాయతీరాజ్ ఏఈఈ పి ప్రవీణ్ కుమార్, బి ఆర్ దోలాయి, బి హిమసాగర్,కే రమేష్ పాల్గొన్నారు.

నాగావళి రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రణాళికలు : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నగరం మీదుగా ప్రవహిస్తున్న నాగావళి నది (రివర్ ఫ్రంట్) అభివృద్ధికి, సుందరీకరణకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగావళి నదీ పరీవాహక ప్రాంతాన్ని పర్యాటకంగా వేగంగా అభివృద్ధి చేసేలా ప్రాజెక్టులను గుర్తించాలని అన్నారు. నిపుణుల కమిటీ, సలహా కమిటీల ఏర్పాటుపై నిర్దిష్ట ఉత్తర్వులతో రావాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శ్రీకాకుళం నగరంలో నాగావళి నది వెంబడి ఉన్న విహార ప్రదేశాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గూగుల్ మ్యాప్ సహాయంతో నది తీర ప్రాంత వాస్తవ పరిస్థితులను కొద్దిసేపు అధ్యయనం చేశారు. తొలి విడతలో కోడి రామ్మూర్తి స్టేడియం వెనుక నుంచి కొత్త బ్రిడ్జి వరకు నాగావళి నదికి ఒకవైపు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ఆహ్లాదకరమైన ఘాట్లు, కనీసం 15-20 అడుగుల వెడల్పు గల నడక మార్గాన్ని అభివృద్ధి చేయాలని, సీటింగ్ బెంచీలు, గ్రీన్ కవర్ వంటి సౌకర్యాలు, విశాలమైన పార్కింగ్, అద్భుతమైన లైటింగ్ ఏర్పాటు చేసేలా ప్రాజెక్టుకు ప్రణాళికను రూపొందించాలని సూచించారు. నాలుగైదు కిలోమీటర్ల మేర తొలి విడత అభివృద్ధి పూర్తిచేసి మలి విడతలో పొన్నాడ బ్రిడ్జి నుంచి డే నైట్ వద్ద స్వర్గధామం వరకు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ ఓబులేసుతో పాటు నీటిపారుదల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్, పబ్లిక్ హెల్త్ ఈఈ సుగుణాకర రావు, మున్సిపల్ ఇంజనీర్ గంగాధర్ రావు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర-మందస : మండలం కొర్రాయి గేటు అండర్ పాస్ కింద గుర్తు తెలియని వ్యక్తి (45) మరణించి ఉన్న సంఘటన చోటు చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు మందస పోలీసులకు సమాచారం అందజేశారు. ఇతని వద్ద చంద్రగిరి సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు మందుల చీటీ ఉంది. సంబంధిత వ్యక్తి యాచకుడిగా అనుమానిస్తున్నారు. మందస పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహం యొక్క సమాచారం తెలిసినవారు పోలీసులకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

రైతు సేవ కేంద్రాల్లో నాణ్యమైన ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-టెక్కలి : ఖరీఫ్ 2024 వరి పంటలు కు భగవానుపురం, తొలుసురుపల్లి రైతు సేవ కేంద్రాల్లో నాణ్యమైన ఎరువులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రైతు సోదరులకు ఎటువంటి ఇబ్బంది కొరత లేకుండా నేరుగా తమ గ్రామాలవద్దకే యూరియా, డిఏపి చేరేలా సేవలు అందివ్వాలి అన్న ముఖ్య ఉద్దేశంతో రైతు సేవ కేంద్రాలు కృషి చేస్తున్నాయి. ఈ కార్యక్రమం లో భగవానుపురం సర్పంచ్ పొన్నాడ సుకన్య, మండల మహిళా అధ్యక్షురాలు దమయంతి, గ్రామ వ్యవసాయ అధికారి విక్టర్, ప్రతినిధులు పొన్నాడ రాజారావు, కనకరావు, రామారావు, కాంతారావు, సింహాద్రి రావు, శ్రీధర్, మన్మథ, మీనా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ర్యాంపును సబ్ కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలిలో ఆర్టీసీ డిపో ప్రక్కన ఉన్న ఇసుక ర్యాంపు ను మంగళవారం ఉదయం టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక సరఫరాను పారదర్శకంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కొన్ని సాంకేతిక కారణాలు దృష్ట్యా ఇసుక సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు టెక్కలి సబ్ కలెక్టర్, టెక్కలి మండల టిడిపి అధ్యక్షులు బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో ఉచిత ఇసుక ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి తహసిల్దార్, మైనింగ్ ఏడి, హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, మామిడి రాము, పాలాకి చంద్రశేఖర్,జగదీష్, దమయంతి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకులకు మరమ్మతులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-పొందూరు : బుక్కెడు నీరు తాగేందుకు తహతహలాడుతున్న ఈ రోజుల్లో మేజర్ పంచాయతీ పాలకవర్గ నిర్లక్ష్యం నిలువుటద్దంలా చూపర్లకు కనిపిస్తున్న తీరు చూశారా? విశాలాంధ్ర వార్తకు స్పందిస్తూ ఆర్డబ్ల్యూఎస్ జేఈ, మేజర్ పంచాయతీ కార్యదర్శిలు స్పందిస్తూ మహారాజా మార్కెట్ సమీపంలో గల పైప్ లైన్ లీకులను శర వేగంగా బాగు చేయించే కార్యక్రమం చేపట్టారు.

ఏపీటీఎఫ్ అధ్యక్షునిగా ఢిల్లీరావు

విశాలాంధ్ర-సోంపేట : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సోంపేట మండల శాఖ నూతన అధ్యక్షునిగా ఎ.ఢిల్లీరావు ఎన్నికయ్యారు. సోంపేట బాలికోన్నత పాఠశాలలో మంగళవారం బి.చక్రధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు ఢిల్లీరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి ఎస్.చాణక్య ఢిల్లీరావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అధ్యక్షుడు ఢిల్లీరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ బి.రాజేష్, జి.తిరుపతి, సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతికి బాట... ఉచిత 'ఇసుక' పాలసీ : ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్ర ప్రగతికి, బలహీన వర్గాల అభ్యున్నతికి ఉచిత ఇసుక పాలసీ ఏపి ప్రభుత్వం తీసుకు రావటం అభినందనీయమని, ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీ విధానం వలన సామాన్యులకు భారీ ఊరట లభించిందని తెలిపారు. ఫ్రీ శాండ్ పాలసీ అమలుచేస్తు జివో నెంబర్-43విడుదల చేయటం వలన బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన ఇసుక అందుబాటులో ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పారదర్శకతతో, ముందు చూపుతో ఇసుక పాలసీని రూపొందించారని, గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఇసుక మాఫియాను నడిపించిందని తెలిపారు. ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే రూ.50వేల కోట్లకు పైగా సొమ్మును కొల్లగొట్టారని అన్నారు. పేదల ఇళ్ళు కట్టుకోడానికి రూ.5లక్షలు ఖర్చు అయితే ఆందులో ఇసుక కొనటానికి రూ.3లక్షలు సామాన్యుడు ఖర్చు చేయాల్సిన పరిస్థితి గతంలో ఉండేదని తెలిపారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో సుమారు 98లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారని విమర్శించారు. జగన్ బినామీ సంస్థ, జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800కోట్లు మినహాయించి ప్రజాధనాన్ని ధారదత్తం చేశారని, వైసిపి నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు 10లక్షలకు పైగా ఇళ్ళు కట్టుకోవచ్చంటే, వారి అవినీతి ఏ స్థాయిలో వుందో ప్రజలు తెలుసుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో శాండ్ కమిటీలు ఏర్పాటు చేసి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, మైనింగ్ అధికారులు పర్యవేక్షిస్తారని, సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటీ నిబంధనలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బతినకుండా ఉచితంగా ఇసుకను రాష్ట్ర ప్రభుత్వం అందించటం అభినందనీయమని, ఎమ్మెల్యే, రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, శిమ్మ చంద్రశేఖర్, కింజరాపు రామారావు, బగ్గు అప్పారావు, బలగ ప్రహర్ష, బోయిన సతీష్, బెవర రాము, బతకల సంతోషి తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళ ఇళ్లు కూల్చివేత

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలోని శివాజీనగర్ శివాలయం ఎదురుగా నిర్మాణం చేపడుతున్న దళిత మహిళ ఇళ్లను రెవిన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. బాధితురాలు కథనం మేరకు పలాస సీతారామనగర్‌కు చెందిన మినమంటి నాగమ్మకు 2009 సంవత్సరంలో బిపిఎల్ కోటాలో పురుషోత్తపురం సర్వేనెం.29/9పిలో రెండు సెంట్ల డి పట్టా భూమిని పురుషోత్తపురం రెవిన్యూ పరిధి శివాజీనగర్‌లో శివాలయం ఎదురుగా ఉన్న స్థలాన్ని పలాస రెవిన్యూ అధికారులు మంజూరు చేసినట్లు బాధితురాలు చెబుతుంది. దీనికి సంబంధించిన ఖాళీస్థలం పన్ను కూడా మున్సిపాలిటీకి చెల్లిస్తున్నట్లు చెబుతుంది. తనకు ఇచ్చిన ఈ స్థలంలో అప్పులు చేసి రేకు ఇలు నిర్మించుకొని తన భర్తతో కలిసి నివాసముంటుంది. బాధితురాలు బ్రతుకు తెరువు కోసం కాశీబుగ్గ బస్టాండ్‌లో కూరగాయాలు విక్రయిస్తు జీవనోపాధి పొందుతుంది. ఈ నేపథ్యంలో కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు పలాస రెవిన్యూ అధికారులు డి పట్టా భూమిపై ఇళ్లు నిర్మించినా నాగమ్మను ఖాళీ చేయాలని రెవిన్యూ అధికారులు హుకుం జారీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆర్.ఐ నిరంజన్ జెసిబితో ఇంటి ముందు భాగాన్ని కూల్చివేశారు. ఈ నేపథ్యంలో రెవిన్యూ అధికారులు, దళితుల మధ్య వాగ్వివాదం జరిగింది. అప్పు చేసి కట్టుకున్న ఇల్లును అధికారులు కూల్చివేయడంపై దళిత మహిళ బోరున విలపించింది. దీనిపై తహశీల్దార్ ఎస్.ఎస్.వి.ఎస్ నాయుడు వివరణ కోరగా బాధితులు చూపిస్తున్న పట్టాలు నకిలీ పట్టాలని, రెవిన్యూ రికార్డులో ఎటువంటి ఆధారాలు లేవని తెలిపారు. తమకు అక్రమ నిర్మాణం జరుగుతుందని వచ్చిన ఫిర్యాదు మేరకు తాము పరిశీలించిన మేరకే చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యామన్నారు.

టెక్కలి పాత్రికేయుడి మృతికి ఏపీయూడబ్ల్యూజే సంతాపం

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలికి చెందిన గానే శివకుమార్ అనే పాత్రికేయుడు ఈనెల ఒకటో తారీఖున అనారోగ్య కారణంగా మృతి చెందిన సంగతి తెలిసినదే. ఈ మేరకు టెక్కలిలో మంగళవారం ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు పాత్రికేయుడు మృతికి నివాళులు అర్పించి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడారు. రాజకీయ దురుద్దేశంతో ఎంతోమంది జర్నలిస్టులపై అక్రమ కేసులు పోలీసులు బనాయించారని కొన్ని ప్రముఖ పత్రికలు చానల్స్ యాజమాన్యాలు రాజకీయ ఆసక్తి కోసం క్షేత్రస్థాయిలో పనిచేసే చాలా మంది జర్నలిస్టులు బలి పశువులుగా మారారని గత ప్రభుత్వ హయాంలో ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐజేయు జాతీయ కార్యదర్శి సభ్యులు నల్లి ధర్మారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాష్ట్ర సీనియర్ నాయకులు బెందు నరసింహ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మారావు పాల్గొని మాట్లాడారు ఏపీడబ్ల్యూజే ప్రారంభించక ముందే టెక్కలిలో ప్రెస్ క్లబ్ ఉండేదని 1987లో యూనియన్ జిల్లా శాఖ ప్రారంభించినప్పుడు తొలి అధ్యక్షుడిగా టెక్కలికి చెందిన సీనియర్ జర్నలిస్టు పీఏ పంతులు ఎన్నికయ్యారని చెప్పారు. ఈనెల 28వ తేదీన పలాసలో జిల్లా 31వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. జగన్ ప్రభుత్వంలో జర్నలిస్టులు ఎంతో అన్యాయానికి గురయ్యారని యూనియన్ రాష్ట్ర నాయకత్వాన్ని కూడా ఆ ప్రభుత్వం కొన్ని రూపాల్లో అవమానించిందని చెప్పారు. జర్నలిస్టులు ప్రస్తుతం అనుభవిస్తున్న సదుపాయాలన్నీ చంద్రబాబు ప్రభుత్వంలోనే కల్పించారని ఈవిషయం జాతీయతగా చెప్పుకోవాలని ధర్మారావు అన్నారు. అక్రిడేషన్ ఇల్లు స్థలాలు జర్నలిస్టులో సంక్షేమ నిధి ప్రమాద బీమా వంటి సదుపాయాలను కల్పించడంలో ఘోరంగా జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సీఎంగా జగన్ వైఖరి వల్ల రాష్ట్ర సమాచార పౌరు సంబంధాల శాఖలు అధికారులు ఇష్టారాజ్యంగా నడిచారన్నారు. కమిషనర్‌తోపాటు ఆ శాఖపై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు. త్వరలో ముఖ్యమంత్రితో యూనియన్ నాయకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని ప్రస్తుత సమాచార శాఖ మంత్రి పార్థసారథి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు, కూన పాపారావు, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతాడ అప్పల నాయుడు, ధనేశ్వర్ మహారాణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యంవి మల్లేశ్వరరావు, పలాస ప్రెస్ క్లబ్ నాయకులు జగదీష్, శ్రీకాకుళం ప్రెస్ క్లబ్ ప్రతినిధి చౌదరి సత్యనారాయణ, టెక్కలి ప్రెస్ క్లబ్ నాయకులు నర్సిపురం శేఖర్, పి గిరీష్ రావు, గుంట చంద్రశేఖర్, చింతాడ బాలకృష్ణ, విశాలాంధ్ర బాలకృష్ణ, డాక్టర్ కృష్ణరావు, నరసింహారావు, బెండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పలాసకు కేంద్రీయ విద్యాలయం మంజూరు

విశాలాంధ్ర-పలాస : పలాస నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయం మంజూరైంది. కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఆర్డీవో భరత్‌నాయిక్ కాశీబుగ్గ సూదికొండ ప్రాంతంలో మంగళవారం స్థల పరిశీలన చేశారు. కేంద్రీయ విద్యాలయానికి 12 ఎకరాలు అవసరం కాగా సూదికొండ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న తరుణంలో కొంతస్థలం నాయకుల కబ్జాల్లో ఉండగా మరికొండ స్థలం ఎక్సైజ్ శాఖతో పాటు స్వాతంత్ర్య సమరయోదుడులకు కేటాయించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతంలో కంకర మట్టి తవ్వకాలు కూడా గతంలో అనుమతులిచ్చి పర్యవరణాన్నికి ముప్పు వాటిల్లు తుందని కంకర మట్టి తవ్వకాలకు అనుమతులు రద్దు చేశారు. ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలంకోసం అధికారులు పరిశీలిస్తున్నారు. ఆయనతోపాటు జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ ఎస్.ఎస్.వి.ఎస్.నాయుడు, డిప్యూటీ తహశీల్దార్. లక్ష్మీనారాయణ, ఎంఇవో సి.హెచ్.శ్రీనివాసరావు, మండల సర్వేయరు గిరి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

డిఎల్‌పిఓకు టీడీపీ నేతలు ఫిర్యాదు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మేజర్ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న లోట్ల ఆనంద్ అనధికార వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయనపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సోంపేట టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యాలయానికి మంగళవారం విచ్చేసిన డివిజనల్ పంచాయతీ అధికారికి ఫిర్యాదును అందజేశారు. సోంపేట సిహెచ్‌సిలో ఆరోగ్యమిత్రగా పని చేస్తూ పంచాయతీ కార్యాలయంలో షాపుల అద్దెలు, ఇతర వసూళ్లకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో ఆరోపించారు. డిఎల్‌పిఓను కలిసిన వారిలో టీడీపీ నేతలు చిత్రాడ శ్రీనివాస్, చిత్రాడ శేఖర్, బీన ఆనంద్, రెల్ల శ్రీనివాస్, సానా మోహనరావు, మధుబాబు, సానా షణ్ముఖరావు మల్లా నాగేశ్వరరావు, నిట్ట గోపాలం, తెల్లి ధర్మారావు తదితరులు ఉన్నారు.

ఎన్‌ఏసీఎల్ పరిశ్రమ పరిశీలన



విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఎన్ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (అరిణాం అక్కివలస)ను వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులు మంగళవారం పరిశీలించారు. వ్యవసాయ పురుగుల మందు తయారీ కేంద్రమైన ఈ పరిశ్రమలో నాణ్యత, భద్రతా ప్రమాణాలు ఏ మేరకు పాటిస్తున్నారన్న విషయాన్ని తనిఖీ చేశారు. పరిశ్రమలోని వివిధ బ్లాక్ ను సందర్శించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు (తాడేపల్లి గూడెం) పి.మురళీకృష్ణ, విజిలెన్స్ డీఎస్పీ ఎస్. కిరణ్ కుమార్, వ్యవసాయాధికారి కార్యాలయం నాణ్యత నియంత్రణ అధికారి మురళీధర్, మండల వ్యవసాయాధికారి వై. సురేష్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీ ఎరువుల పంపిణీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: రైతులందరికీ సబ్సిడీ ఎరువులను రైతు సేవ కేంద్రం వల్ల ద్వారా అందిస్తున్నామని మండల టిడిపి అధ్యక్షులు కనుగులవలస సర్పంచ్ నూకరాజు తెలిపారు. మంగళవారం రైతులకు సబ్సిడీ డి ఏ పి అందిస్తూ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువు ల కంపెనీలు ద్వారా రైతులకు రాయితీ అందించటం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో కనుగులవలస, ఎస్ ఆర్ సి పేట, దూసి కొర్లకోట, తోటాడ సచివాలయాల పరిధిలో 40 మెట్రిక్ టన్నులు డి ఏ పి రైతుల కు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 19 రైతు సేవా కేంద్రాల ద్వారా 160 మెట్రిక్ టన్నుల యూరియా చేస్తున్నట్లు తెలిపా రు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సీజన్ ప్రారంభ మైన నాటికే విత్తనాలు సాగునీరు తోపాటు ఎరువులు పురుగు మం దులు సకాలంలో అందించిన చరి త్ర తెలుగుదేశం ప్రభుత్వానిదేనని అన్నారు. గత ప్రభుత్వంలో సబ్సి డీ ఎరువులు విత్తనాలు దారిమ ళ్లెవని ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో పారదర్శకంగా రైతులకు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ప్రతినిధులు రైతులు ఉన్నారు.

ఐదు ఇసుక లారీలు పట్టివేత

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శ్రీకాకుళం రూరల్, నరసన్నపేట మండలాల నుంచి విశాఖపట్నానికి అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక లారీలను మంగళవారం చిలకపాలెం జంక్షన్ వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ ఎస్. చిరంజీవి తెలిపారు. ఈ లారీలను సీజ్ చేసి బాధ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

డిగ్రీ ఇన్‌స్టెంట్ పరీక్షకు 248 మంది హాజరు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల్లో చదివి ఐదో సెమిస్టర్‌లో ఓ సబ్జెక్ట్ తప్పిన విద్యార్థులకు ఇన్‌స్టెంట్ పరీక్షను వర్సిటీ కేంద్రంగా మంగళవారం నిర్వహించారు. 248 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించి శతశాతం హాజరయ్యారు. ఈ ఫలితాలను వారం రోజుల్లోగా వెల్లడిస్తామని డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు.

గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్

ఈవో వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-కవిటి : పంచాయితీ పరిధిలోని గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టినట్లు కవిటి మేజర్ పంచాయతీ ఈవో వీరభద్ర స్వామి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కవిటి పంచాయతీ పరిధిలోని ప్రగడ పుట్టుగ గ్రామంలో దోమల నివారణకు ఈవో వీరభద్ర స్వామి దగ్గరుండి పంచాయతీ సిబ్బందితో ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా ఈవో వీరభద్ర స్వామి మాట్లాడుతూ గ్రామాలలో దోమలు విపరీతంగా పెరిగాయని దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఉండడానికి ముందస్తు చర్యలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వీధుల్లో ప్రజలందరూ కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమల వల్ల డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున చుట్టుపక్కల మురికి నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలు పోవాలంటే పాలకూలమ్మ తల్లికి ముర్రాటలు

విశాలాంధ్ర-సంతబొమ్మాలి.. ఈ మండలం బోరుభద్ర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పాలపోలమ్మ తల్లి కి మంగళవారం బోరుభద్ర గ్రామానికి చెందిన ప్రజలు యావన్మంది వర్షాలు కురిపించి మమ్మల్ని ఆదరించాలని ముర్రాట్లు సమర్పించారు. వర్షాకాలం ప్రారంభమై, రైతులు కర్తులు ప్రారంభమైనా, విత్తనాలు వేసే సమయం వస్తున్నందున వర్షాలు కురిపించాలంటూ పాలపోలమ్మ తల్లికి వేలాది బిందెలతో నీళ్ల తో అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ సీఎం జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, వైసీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి ఆమె కుమారుడు వైసీపీ నాయకులు రెడ్డి శ్రావణ్ కుమార్‌లు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పలు సమస్యలపై ప్రస్తావించినట్లు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలిపారు. పార్టీ బలోపేతం నకు అహర్నిశలు కృషి చేస్తున్నామని వైఎస్సార్సీపీ కార్యకర్తలు వెన్ను దన్ను గా నిలుస్తున్నానని రెడ్డి శాంతి విలేకరుల కు తెలిపారు. మళ్ళీ రాష్ట్రములో పార్టీ అధికారం లో కి తప్పకుండా వస్తుందని, ప్రతీ కార్యకర్త దైర్యంగా ఉండాలని జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చినట్లు రెడ్డి శాంతి తెలిపారు.

జర్నలిస్టులపై బనాయించిన అక్రమ కేసులను రద్దు చేయాలి

టెక్కలి ప్రాంతీయ ప్రెస్‌క్లబ్ తీర్మానం

ఈనెల 28న పలాసలో జిల్లా మహాసభ

విశాలాంధ్ర - టెక్కలి : గత ప్రభుత్వ హయాంలో, రాజకీయ దురుద్దేశంతో ఎంతో మంది జర్నలిస్టులపై అక్రమ కేసులను పోలీసులు బనాయించారని, కొన్ని ప్రముఖ పత్రికలు, చానల్స్ యాజమాన్యాల రాజకీయ ఆసక్తి కోసం క్షేత్రస్థాయిలో పనిచేసే చాలా మంది జర్నలిస్టులు బలిపశులుగా మారారని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం టెక్కలి లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, రాష్ట్ర సీనియర్ నాయకులు బెండి నరసింగరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ధర్మారావు మాట్లాడారు. జిల్లాలో ఏపీడబ్ల్యూజే శాఖ ప్రారంభించక ముందే, టెక్కలిలో ప్రెస్ క్లబ్ ఉండేదని, 1987లో యూనియన్ జిల్లా శాఖ ప్రారంభించినప్పుడు, తొలి అధ్యక్షుడిగా టెక్కలికి చెందిన సీనియర్ జర్నలిస్టు పిపి పంతులు ఎన్నికయ్యారని చెప్పారు. జిల్లాలోనే ప్రముఖమైన ప్రెస్ క్లబ్ గా గుర్తింపు పొందిన టెక్కలికి, యూనియన్ పరంగా చాలా గౌరవము లభించిందని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బెండి నర్సింగ రావును ఎన్నుకున్నామన్నారు. చరిత్ర కలిగిన ఏపీయూడబ్ల్యూజే పతనాన్ని కొంతమంది కోరుకొని, కొన్ని కుట్రలు చేసినా మూలాల మరిచిపోలేని వారమంతా, యూనియన్ ఉన్న నిలబెట్టామన్నారు. ఈనెల 28వ తేదీన పలాసలో జిల్లా 31 వ మహాసభలు నిర్వహిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. జిల్లా మహాసభ జరిగే లోగా, అని నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ లో ఎన్నికల పూర్తి కావాలని పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వంలో జర్నలిస్టులు ఎంతో అన్యాయానికి గురయ్యారని, యూనియన్ రాష్ట్ర నాయకత్వాన్ని కూడా ఆ ప్రభుత్వం కొన్ని రూపాల్లో అవమానించిందని చెప్పారు. జర్నలిస్టులు ప్రస్తుతం అనుభవిస్తున్న సదుపాయాలన్నీ చంద్రబాబు ప్రభుత్వం లోనే కల్పించారని, ఈ విషయం నిజాయితీగా చెప్పుకోవాలని ధర్మారావు అన్నారు. అక్రిడేషన్, ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల సంక్షేమ నిధి, ప్రమాద బీమా వంటి నదుపాయాలను కల్పించడంలో ఘోరంగా జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సీఎంగా జగన్ వైఖరి వల్ల రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖలో అధికారుల ఇష్టారాజ్యం నడిచిందని అన్నారు. కమిషనర్ తో పాటు, ఆ శాఖపై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు. త్వరలో ముఖ్యమంత్రితో యూనియన్ నాయకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని ప్రస్తుత సమాచార శాఖ మంత్రి పార్థసారధి హామీ ఇచ్చినట్టు తెలిపారు. అంతకుముందు టెక్కలి విశాలాంధ్ర విలేకరి గనియా శివకుమార్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు, కూన పాపారావు, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతాడ అప్పలనాయుడు, డి మహారణ, సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంవి మల్లేశ్వరరావు, పలాస ప్రెస్ క్లబ్ నాయకులు జగదీష్, శ్రీకాకుళం ప్రెస్ క్లబ్ ప్రతినిధి చౌదరి సత్యనారాయణ, టెక్కలి ప్రెస్ క్లబ్ నాయకులు నర్సిపురం శేఖర్, వి. గిరీశ్వరరావు, గుంట చంద్రశేఖర్, చింతాడ బాలకృష్ణ, విశాలాంధ్ర బాలకృష్ణ, డొక్కరి కృష్ణారావు, నరసింహ రావు, తదితరులు పాల్గొన్నారు.

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి

మంత్రి అచ్చన్న నాయుడు సహకారం

శివారు భూముల రైతులలో ఆనందం

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజవర్గం శివారు ప్రాంత భూములకు వంశధార నీరు అందిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నిలబెట్టుకున్నారు." ప్రతి చేనుకు నీరు- ప్రతి చేతికి పని" కల్పిస్తామని ఎమ్మెల్యే శిరీష మాటకు మొదటి దానికి అంకురార్పణ చేశారు. వంశధార నేరడి బ్యారేజ్ నుంచి ఆఫ్ షోర్ రిజర్వాయర్ కాలువ ద్వారా మోదుగుల పుట్టి నుండి నందిగాం మండలం ఆనందపురం,ప్రతాప విశ్వనాధపురం నుంచి నీటిని మళ్లించి మళ్లీ ఆ నీటిని బాణాపురం చెరువుల వరకు మళ్ళించడం వెనుక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్న నాయుడు సహకారం మరువలేనిదని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ఈ సాగునీరు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో పంట భూములకు సాగునీరు అందుతుందనే రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో జిల్లాకు వ్యవసాయ శాఖ దక్కలేదు. వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాకు వ్యవసాయ శాఖ దక్కడముతో నేటికైనా తమ బాధలు తీరుతాయని రైతాంగం ఆశతో ఎదురుచూస్తుంది. అదే విధంగా సకాలంలో ఎరువులు విత్తనాలు పురుగుల మందులు కూడా రాయితీలతో పంపిణీ చేసి ఈ జిల్లాను అగ్రభాగాన నిలపాలని మంత్రి అచ్చం నాయుడుకు ఈ ప్రాంత రైతాంగం కోరుతుంది.

ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ

విశాలాంధ్ర - టెక్కలి : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ టెక్కలి శాఖ ఆధ్వర్యంలో 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం టెక్కలిలో జాతీయ విద్యార్థి దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా టెక్కలి గోపినాథపురం కూడలి నుంచి వివేకానంద విగ్రహం వరకు సుమారుగా 1500 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీగా వెళుతూ ఏబీవీపీ మాట వివేకానంద బాట... విద్యార్థి శక్తి జాతీయ శక్తి...అనే నినాదలతో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి విద్యార్థి మిత్రులందరికి జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి మరియు ఏబీవీపీ ప్రాంత సహ సంఘటన మంత్రి సుబ్బరాజు పాల్గొని మాట్లాడుతూ... జ్ఞానం, శీలం, ఏకత అనే జాతీయ వాద సిద్ధాంతంతో యావత్ విద్యార్థి లోకాన్నే జాతీయ భావాలు, దేశభక్తి వైపు నడిపిస్తున్న ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు. అటాక్ నుంచి కటక్ దాకా... ఆ సేతు హిమాచల్ ప్రదేశ్ నుంచి కన్యాకుమారి దాకా కళాశాల క్యాంపస్ లో విద్యార్థి ఏ సమస్య ఉన్న అలుపెరగని పోరాటాలు చేస్తూ సమస్య పరిష్కారానికి అలుపెరగని పోరాటం వేస్తునా సమస్త ఏబీవీపీ అని తెలిపారు. ఏబీవీపీ అనేది ఆందోళనాత్మక కార్యక్రమాలే కాదు నిర్మాణాత్మక కార్యక్రమాలు కూడా చేపడుతుందని, ఈ దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఎందుకు అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని నినాదంతో జమ్ము కాశ్మీర్ వెళ్లి పోరాటం చేసిన ఏకైక సంస్థ ఏబీవీపీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొన్ని మురళి, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ శ్యామ్, ఎస్ఎఫ్‌డి శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ మదన్ మోహన్, విశ్వ, నాగ, అరవింద్, సంతోష్, గంగారం మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మతిస్థిమితం లేక మాట్లాడుతున్న మాజీ మంత్రి అప్పలరాజు

విశాలాంధ్ర - మందస : హరిపురంలో ఎలక్ట్రికల్ షాప్ దగ్ధం సంఘటనపై మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దాసరి తాతారావు, టిడిపి మండల అధ్యక్షులు భావన దుర్యోధనలు అన్నారు. మంగళవారం హరిపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ షాపు దగ్ధమైన సంఘటనపై విచారణ వ్యక్తం చేస్తున్నామని,ప్రశాంతమైన హరిపురం గ్రామంలో మునుపెన్నడూ లేనివిధంగా ఇటువంటి దుశ్చర్య జరగడంపై దిగ్భ్రాంతి గురయ్యమన్నారు. ఈ సందర్భంగా ఆ షాపు సందర్శనకు వచ్చిన మాజీ మంత్రి అప్పలరాజు తెలుగుదేశం పార్టీ నాయకులపై నిందలు వేయడం, ఆయన దిగజారి అవాకులు చవాకులు పేలడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అర్ధరాత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు ఇల్లుపై జెసిబిలతో వచ్చి కూల్చివేయడం ప్రత్యర్థి పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టడం విధ్వంసం సృష్టించడం అప్పలరాజుకు వైసీపీ పార్టీకే చెల్లిందన్నారు.వ్యక్తిగత కక్షలు తీర్చుకునే సంస్కృతి నాటి లచ్చన్న గారి నుండి నేటి శిరీషమ్మ వరకు లేదని విధ్వంసపు మాజీ మంత్రి అప్పలరాజు విచక్షణతో మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన ఎలక్ట్రికల్ షాప్‌లో ఆ రోజు సిసి కెమెరా లు పని చేయక పోవడం ఈ సంఘటన పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పోలీసులు ఈ సంఘటనపై తగు చర్యలు వెంటనే తీసుకొని నిందితులకు శిక్ష విధించాలని అభివృద్ధి చెందుతున్న హరిపురంలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ కక్షలు ప్రేరేపించవద్దని అప్పలరాజుకు హితవు పలికారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, హరిపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బైరిశెట్టి గున్నయ్య,పుల్లా వాసుదేవరావు,కోత్ర రామారావు, ఆనందరావు, వైకుంత రావు,కనగల తేజ, సోమేశ్, ఏర్పుల జోగారావు, సింగుపురం వెంకటరావు, మధు, బీజేపీ జిల్లా కార్యదర్శి రౌతు చిరంజీవి, టేకి సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాపులకు మళ్లీ నిలిచిన మద్యం సరఫరా

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని బేవరేజస్ కార్పొరేషన్ యూనిట్ (బాట్లింగ్ యూనిట్) నుంచి జిల్లాలోని వైన్షాపులకు మద్యం సరఫరా రెండు రోజులుగా నిలిచిపోయింది. గతనెల 26 నుంచి ఐదు రోజుల పాటు ఇదే సమస్య తలెత్తింది. తాజాగా రెండు రోజులుగా సమస్య ఏర్పడింది. గత ప్రభుత్వం బాట్లింగ్ యూనిట్ల నుంచి ప్రసాద్ ట్రాన్స్పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు టెండర్ ఇచ్చిం ది. అయితే ఈ ట్రాన్స్పోర్ట్ సంస్థ జిల్లాల వారీగా సబ్ కాంట్రాక్ట్ ఇచ్చి వైన్షాపులకు మద్యం సరఫరా చేసింది. గతంలో ఏర్పడిన సమస్యతో ప్రసాద్ ట్రాన్స్పోర్ట్ బేవరే జస్ కార్పొరేషన్ అధికారులు చర్చించడంతో కొంత మేరకు బకాయిలు చెల్లించడంతో ఈ నెల 7వ తేదీ వరకు ట్రాన్స్పోర్ట్ జరిగింది. మళ్లీ బకాయిల చెల్లింపు విషయమై తాజాగా సమస్య ఎదురైంది. దీంతో వైన్షాపులకు సరఫరా నిలిచింది.

117 జీవో రద్దు ఏపీటీఎఫ్ ఎజెండా

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో ఉపాధ్యాయులకు తీవ్రనష్టం చేస్తున్న 117 జీవోను రద్దు చేయడమే ఏపీటీఎఫ్ ప్రధాన ఎజెండా అని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. భానుమూర్తి స్పష్టం చేశారు. మండల కేంద్రం పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏపీటీఎఫ్ సమావేశంలో మాట్లాడారు. 117 జీవో రద్దు చేయాలని ఇప్పటికే విద్యా శాఖామంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఉద్యోగులకు ఉపాధ్యాయులకు గత ప్రభుత్వంలో ఉన్న బకాయిలను చెల్లించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్య క్షలు ఎం. రమణరావు, ప్రతినిధులు డి. శ్రీనివాస రావు, దండ్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నందిగాం మండలంలో డీపీవో పర్యటన

విశాలాంధ్ర - నందిగాం : డిపిఓ నందిగాం మండలం దిమ్మిడిజోల గ్రామంలో మంగళవరం పర్యటించారు. ప్రజలకు ఎటువంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. హెల్త్ డిపార్ట్మెంట్ డోర్ టు డోర్ సర్వే ద్వారా ఎక్కడ కూడా ఎటువంటి వ్యాధులు రాకుండా ప్రజలకు తగు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి సలాన కృష్ణారావు, కార్యదర్శి సంతోష్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా!

మండల పరిషత్‌లో ఎమ్మెల్యే, రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళ వారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన, ఎమ్మెల్యే, రమణమూర్తి పలు శాఖల అధికారులను, ప్రజా ప్రతినిధులను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతూ వ్యవసాయం ప్రధాన వృత్తిగా వున్న నరసన్నపేట నియోజకవర్గానికి గతంలో వైసిపి ప్రభుత్వం ఎటువంటి శ్రద్ధ చూపకపోవటంతో సాగునీటి కాలువల పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడు గత కొద్ది రోజుల క్రితం వంశధార అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. తాతల నుండి వారసత్వంగా వస్తున్న వ్యవసాయ భూములను పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతీ రైతుపై వుందని, విచక్షణారహితంగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు కొడుతున్నారని, దీనిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలిపారు. భూసార పరీక్షలు చేసుకొని, భూముల్లో సేంద్రియ ఎరువులను వాడుకోవాలన్నారు. అలాగే రైతాంగానికి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. అంతేకాక విధ్యార్ధులకు గుణాత్మకమైన విద్యను అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని, విధ్యార్ధులకు మంచి విద్యను అందించి, ప్రభుత్వానికి పేరు తేవాలని కోరారు. అంతకు ముందు మండల పరిషత్ అధికారులు ఘనంగా ఎమ్మెల్యే,రమణమూర్తికి సన్మానం చేయటంపై వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, నర్తు రామారావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, వైస్ ఎంపిపి, పాగొటి జయలక్ష్మీ, చింతాడ సత్యవతి, ఎంపిడివో, జి.రామకృష్ణారావు, తహశీల్దార్, కనకారావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొట్నూరు జగన్ మృతికి కృష్ణదాస్ సంతాపం

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణ కళింగ కోమటి సంఘ నాయకులు, ప్రముఖ బంగారు వ్యాపారి, పొట్నూరు జగన్మోహనరావు అకాల మృతికి మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక పెద్దపేటలోని మృతుడు, జగన్ స్వగృహానికి వెళ్ళి, ఆయన మృత దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన జగన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైసిపి నాయకులు, చింతు రామారావు, పాగోటి రాజారావు, పొట్నూరు కృష్ణప్రసాద్ తదితరులు వున్నారు.

సి.బి.ఎస్.సి. పాఠశాలలో ఒడియా మాధ్యమం కొనసాగింపు ఆదేశాలు హర్షణీయం

విశాలాంధ్ర - కవిటి : జిల్లాలోని సి.బి.ఎస్.సి పాఠశాలలో చదువుతున్న ఒడియా మాధ్యమం విద్యార్థులు ఒడియా మాధ్యమంలో రాష్ట్ర మాధ్యమిక బోర్డు ద్వారా పద వ తరగతి పరీక్షలు వ్రాసేందుకు రాష్ట్ర పాఠశాల విద్యా కమీషనర్ ఎస్. సురేష్ కుమార్ ఆదేశాలు జారి చేయటం హర్షనీయమని అపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన దళాయి అన్నారు. ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఒడియా మాధ్యమంలో చదివిన విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని సత్వర న్యాయం చేసి ఒడియా భాషాభివృద్ధికి తోడ్పాటు అందించినందుకు ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ పాఢీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి, ఉత్తరాంధ్ర ఒడియా డి.ఐ.దుర్గ ప్రసాద్ చౌధురీ, ఒడియా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఒడియా ఉపాధ్యాయులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా)విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు సమస్య పై వినతి చేయగా సత్వర న్యాయం చేసేందుకు చర్యలు తీసుకున్న రాష్ట్ర పాఠశాల విద్యా కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ కు, ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ ఎమ్.వి.క్రిష్ణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నారాయణపురం బ్రాంచ్ ఛానల్‌కు అడ్డంగా నిర్మాణం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : నారాయణపురం కుడి కాలువ పరిధి బ్రాంచ్ ఛానల్ తోటపాలెం అర్బన్ హౌసింగ్కు సమీపంలో ఓ వ్యక్తి అడ్డంగా నిర్మాణం చేపట్టడంతో ఆయకట్టదారులు జలవనరుల శాఖాధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. 24/2 బ్రాంచ్ ఛానల్ వద్ద అడ్డంగా గొట్టాలు వేసి రహదారి వేస్తుండడంతో, సాగునీటికి ఇబ్బందులు ఆటంకం ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బ్రాంచ్ ఛానల్ ద్వారానే పొన్నాడ. తెప్పరేవు. వెంకన్నగారిపేట, తోటపాలెంలో కొంత భాగానికి సాగు నీరు అందుతుంది. ఇప్పటికే బ్రాంచ్ ఛానల్ ద్వారా సాగునీరు అరకొరగానే సరఫరా అవుతోందని. ఇలాంటి నిర్మాణాల వల్ల సాగు నీరు అందే అవకాశం ఉండదని రైతులు అభిప్రాయపడుతున్నారు. విషయం తెలుసుకున్న నారాయణపురం ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు పంచిరెడ్డి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పంచిరెడ్డి కృష్ణారావుతో పాటు వెంకన్నగారిపేట రైతులు నిర్మాణ పనులను పరిశీలించి... జలవనరుల శాఖ అధికారులకు పిర్యాదు చేశారు. ఈ విషయమై జలవనరుల శాఖ డీఈఈ మ రళీమోహన్తో ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

రేపటి నుంచి పాలిసెట్ తుది కౌన్సెలింగ్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన పాలిసెట్లో తొలి విడత కౌన్సెలింగ్లో భర్తీకాగా మిగిలిన సీట్లను కేటాయించేందుకు తుది విడత కౌన్సెలింగ్ ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం) ఇన్చార్జి ప్రిన్సిపాల్, సహాయ కేంద్రం కోఆర్డినేటర్ జి. దామోదరరావు తెలిపారు. ఈ నెల 11 నుంచి 13వ తేదీలోగా ఆన్లైన్లో కౌన్సెలింగ్ ఫీజు చెల్లింపు, సర్టిఫికేట్ల పరిశీలన పూర్తిచేసుకోవాలన్నారు. 11 నుంచి 14వ తేదీ వరకు కళాశాలలు, బ్రాంచ్‌లు ఎంపికకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 16వ తేదీన సీట్ల కేటాయింపు వివరాలను పాలిసెట్ కన్వీనర్ ప్రకటిస్తారని చెప్పారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 18 నుంచి 20వ తేదీలోగా సంబంధిత కళాశాలలో రిపోర్ట్ చేయాలన్నారు. తొలి విడత కౌన్సెలింగ్ కు హాజరై సీటు పొందిన విద్యార్థులు బ్రాంచ్, కళాశాల మార్పు కోరుకుంటే అప్పటి లాగిన్ ఐడీ, పాస్వర్డ్తో ఆప్షన్లు ఇచ్చుకోవచ్చన్నారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా హెల్పింగ్ కేంద్రాన్ని సందర్శించాలన్నారు.

కౌలుదారుకార్డుల గురించి దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : గ్రామాలలో పొలాలు సాగుచేస్తున్న కౌలుదారురైతులు కౌలురైతుల గుర్తింపు కార్డుల గురించి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ ధికారి దానకర్ణుడు అన్నారు. మండలంలో గల మెలియాపుట్టి, చాపర, శేఖరపురం తదితర గ్రామాలలో నాడు రైతులకు కౌలు రైతుల అవగాహన సదస్సు మంగళవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలుదారు రైతులు సి.సి.ఆర్.సి కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కౌలుదారు కార్డులు తీసుకున్న ప్రతి కౌలుదారుకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు అందుతాయని, కౌలుదారుకార్డు తీసుకున్న రైతులు పంట నమోదు, పంటల బీమా, విత్తనాలు, ఎరువులు తీసుకోవడానికి, ధాన్యము మద్దతు ధరకు విక్రయించుకోవటానికి, ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే పంట నష్టపరిహారము, అలాగే రుణ సదుపాయం పొందవచ్చునని, కౌలుదారుకార్డు 11 నెలలు కాల పరిమితి ఉంటుందన్నారు. కౌలు చేస్తున్న రైతులు రైతుసేవా కేంద్రంలో విఆర్వో లేదా విఏఏ కి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులలో వ్యవసాయధికారితో పాటు సర్పంచ్ ప్రతినిధి రేఖాన వాసు, వైస్ సర్పంచ్ భానుజీరావు, ఎంపీటీసీ ప్రతినిధి జైమునిరావు, టిడిపి నాయకులు బి. భాస్కర్ రావు, పోలునాయుడు, వై. రాజమోహన్ రావు, రామారావు, మోహన్ రావు, వీఆర్వో రామయ్య, కోటేశ్వరరావు, వీఏఏలు సూర్య, పల్లవి, త్రివేణి, రైతులు తదితరులున్నారు.

అమరావతి నిర్మాణానికి ఆర్థిక సహకారం

విశాలాంధ్ర - కొత్తూరు : మన రాజధాని అమరావతి నగర నిర్మాణానికి కొత్తూరు మాజీ వైస్ ఎంపీపీ టీడీపీ సీనియర్ నాయకులు అగతముడీ బైరాగి నాయుడు, అయన కుమారుడు పిఎసి ఏస్ మాజీ చైర్మన్ అగతముడి అరుణ్ కుమార్‌లు రూ.25000లు వారి వంతు సహాయంగా ప్రకటించారు. ఇందుకు సంబంధించి నగదును పాతపట్నం ఎంఎల్ఏ మామిడి గోవిందరావుకు అందజేశారు. గాంధీ సహాయం రాజధాని అమరావతి నగర నిర్మాణం కోసం కొత్తూరు మండల కమిటీ మాజీ అధ్యక్షులు మాతల గాంధీ 10 వేల రూపాయులు విరాళాన్ని ఇచ్చారు ఏం.ఎల్.ఏ మామిడి గోవిందరావు కు ఇందుకు సంబంధి నగదును అందజేశారు. మరికొందరు టీడీపీ నాయకులు కూడా అమరావతి రాజ ధాని నిర్మాణానికి విరాళాలను ఇవ్వడానికి సన్నద్ధం అవుతున్నారు.

మెళియాపుట్టి: ఆంధ్రుల కళ రాష్ట్రరాజధాని అమరావతి నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, పూర్వపు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, అనపాన రాజశేఖర్ రెడ్డి తన వంతు సహకారంగా ఇరవై ఒక్క వెయ్యి రూపాయల ఆర్థిక సహకారాన్ని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు అందించారు. అమరావతి నిర్మాణము, అభివృద్ధిలో భాగంగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపు మేరకు నా ఇటుక-నా అమరావతి నిర్మాణం కొరకు తన వంతు సహాయముగా మంగళవారం నాడు పాతపట్నంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు రూ.21వేలు అందజేశారు. ఈ ఆర్థిక సహకారం అందించిన రాజశేఖర్ రెడ్డితో పాటు హనుమంతు చంద్రశేఖర్, బమ్మిడి భాస్కర్ రావు, తారక, సనపల తిరుపతి రావు, పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులున్నారు.

కొళాయి నీరు తాగేది ఎలా ?...

విశాలాంధ్ర - టెక్కలి : ఎండాకాలంలో నీరు లేక ఇబ్బందులు పడితే, ఇప్పుడు చిన్నపాటి వర్షాలు కురిసినా కష్టాలు తప్పడం లేదంటూ టెక్కలి ప్రజలు ఆవేదన చెందుతున్నారు. టెక్కలిలో పలు వీధులలో ఉదయం వస్తున్న కొళాయి నీరు పూర్తిగా మట్టితో బురద రంగులో వస్తున్నాయని ఈ నీరు తాగేది ఎలా అని పలు వీధి వాసులు వాపోతున్నారు. ఒకవైపు వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి అంటున్నారు. సీజనల్ వ్యాధులు ఒకరి నుండి మరొకరికి సోకే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ మంచి నీటిని వేడి చేసుకుని తాగాలని అంటుంటే... రోజు ఉదయం కొళాయి నుండి ఇలాంటి బురద రంగులో ఉన్న నీరు ఇస్తే ఎలా ఆరోగ్యం కాపాడుకోవాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజులుగా ఆ బురద నీరు తాగి చాలామంది అనారోగ్య పాలవుతున్నామని టెక్కలి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీనిని గమనించి ఉన్నతాధికారులు, వైద్య సిబ్బంది త్రాగడానికి రోజూ వస్తున్న కొళాయి నీరు మంచిగా ఇచ్చేలా చూడాలని టెక్కలి ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రతీ నెల మూడో శుక్రవారం సమావేశం నిర్వహించండి

విశాలాంధ్ర-హిరమండలం: ఫీల్డ్ అసిస్టెంట్ లు ప్రతీ నెల మూడో శుక్రవారం తప్పనిసరిగా వేతనదారులతో సమావేశం నిర్వహించాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జీవి చిట్టి రాజు అన్నారు, మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 17వ విడత మండల ఉపాధి హామీ పథకం సామజిక ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి చిట్టి రాజు మాట్లాడుతూ ప్రతీఫీల్డ్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఎర్రర్ రిజిస్టర్ నిర్వహించాలని మస్టర్ లు వేయటం లో మేట్ లకు అవగాహన లేదని తెలిపారు. మండలం లోని 23 పంచాయతీ ల్లో 6 శాఖలు ద్వారా 711రకాల పనులు జరిగినట్లు, 12కోట్లు 62లక్షలు, 41వేల 171 రూపాయలు మొత్తం ఖర్చు అయ్యిందని ఎస్ ఆర్ పి లు, డి ఆర్ పి లు ద్వారా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి అనురాధ, ఎంపీపీ ప్రతి నిధి తూలుగు తిరుపతి రావు, పి బుచ్చి బాబు,, ఎంపీడీఓ డి డి స్వరూప రాణి, హిర మండలం పంచాయతీ ఈఓ వై ఎస్ ఆర్ మూర్తి, ఎం ఈ ఓ కే రాంబాబు, పి ఆర్ జె ఈ ఈ నర్తు భాస్కర్ రావు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ సి.ఎం.పవన్ కళ్యాణ్ దృష్టికి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టి పెండింగ్ క్లెయిమ్స్ నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ఏ.పి.భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏ.ఐ.టీ.యు.సి.అనుబంధం) నాయకులు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. మంగళవారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అందుబాటులో లేనందున కార్యాలయం జనవాణి ప్రతినిధులకు వినతి పత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, సంక్షేమ పథకాలు అమలు, జీ.ఓ.17 ద్వారా నిధులు వేరే ప్రభుత్వ అవసరాలకు మళ్లింపు, నవరత్నాల పేరుతో సంక్షేమ బోర్డు పథకాలు జగన్మోహన్ రెడ్డి నిలిపివేసి కార్మికుల పొట్టలు కొట్టిన తీరు విపులంగా నాయకులు వివరించారు.సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పెండింగ్ లో 46 వేల క్లెయిమ్స్ నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. దారిమళ్లించిన నిధులను రికవరీ చేసి బోర్డు అకౌంట్ లో జమ చేయాలని, సంక్షేమ బోర్డు సక్రమంగా పనిచేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల్లో కేంద్రస్థాయి కార్మిక సంఘాల సభ్యులను నియమించాలని కోరారు. పలు అంశాలను జనసేన అధినేత, డిప్యూటీ సి.ఎం.దృష్టిలోకి తీసుకువెళ్ళదానికి ప్రయత్నించారు. ఈ వినతి పత్రంలో ఉన్న సమస్యలను డిప్యూటీ సి.ఎం.దృష్టిలో పెట్టి, మిమ్మలను కలిసి ఏర్పాటు చేస్తామని కార్యాలయ పర్యవేక్షకులు చందు పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.వెంకట సుబ్బయ్య, రాష్ట్ర అధ్యక్షులు పి.సత్యన్నారాయణ, ఎన్. టీ.ఆర్.జిల్లా ఉపాధ్యక్షులు సూరంశెట్టి రామారావు, మెనుగు రామారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, రాష్ట్ర నాయకులు సోన రాజు, శ్రీరాములు,ఉప్పాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.